# శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం

## అడ్మిన్  ఆఫీసు , ములుగు (గ్రామం & మండలం), సిద్దిపేట్ జిల్లా – తెలంగాణ

# తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి వాతావరణ ఆధారిత ఉద్యాన సలహాలు

## 07-05-2026 నుండి 13-05-2026

**గత రెండు రోజుల వాతావరణం**

రాష్ట్రంలో గత రెండు రోజులుగా వాతావరణం పొడిగా కొనసాగింది. గరిష్ట ఉష్ణోగ్రతలు 36 నుండి 37 డిగ్రీల సెల్సియస్, కనిష్ట ఉష్ణోగ్రతలు 26 నుండి 27 డిగ్రీల సెల్సియస్ గాను నమోదయ్యాయి.

**వచ్చే ఐదు రోజుల వాతావరణ సూచన**

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం పగటి ఉష్ణోగ్రతలు 38 నుండి 39 డిగ్రీల సెల్సియస్ మధ్య రాత్రి ఉష్ణోగ్రతలు 26 నుండి 28 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

**కూరగాయలు**

- వేసవి లో లోతుదుక్కులు చేసుకోవాలి. తద్వారా భూమి లో ఉండే శిలింద్రపు సిద్ధ బీజాలు, భూమి లో ఉండే కీటకాల కోశస్థ దశలు నశిస్తాయి.
- ఉదయం లేదా సాయంత్రం సమయంలో అవసరానికి అనుగుణంగా నీరు పేట్టాలి.
- నేల సారాన్ని పెంచడానికి, సేంద్రియ పదార్థాల శాతాన్ని మెరుగుపరచడానికి మరియు నేలలో తేమ నిల్వ సామర్థ్యాన్ని పెంచడానికి నాటే ముందు సేస్బానియా, సన్‌హెంప్ లేదా బొబ్బర వంటి పచ్చి ఎరువుల పంటలను సాగు చేసి నేలలో కలపాలి.
- అకస్మాత్తుగా వర్షాలు మరియు గాలివానలు వచ్చే అవకాశం ఉంది కావున అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలి
- ఎకరాకు 20 పసుపు + 20 నీలం జిగురు అట్టలు ఏర్పాటు చేసి వైరస్ తెగుళ్లను వ్యాప్తి చేసే తెల్లదోమ, తామర పురుగులను నియంత్రించాలి.
- కూరగాయ పంటలలో రసం పీల్చే పురుగులను మరియు వైరస్ తెగుళ్ల వాహకాలను నివారించడానికి ఇమిడాక్లోప్రిడ్ @ 0.3 మి.లీ/లీ లేదా ఫిప్రోనిల్ @ 2 మి.లీ/లీ పిచికారీ చేయాలి
- కాయ తొలి పురుగులు మరియు పాము పొడ నియంత్రణకు ఫ్లుబెండియమైడ్ + థియాక్లోప్రిడ్ @ 0.5 మి.లీ/లీ లేదా స్పినోసాడ్ @ 0.3 మి.లీ/లీ పిచికారీ చేయాలి
- అధిక ఉష్ణోగ్రతలలో వేప నూనె లేదా సేంద్రీయ మందులు ఉపయోగించడం మంచిది.
- **మిరప**

  **మిరపకాయలు ఆరబెట్టడం**

  - ఎండబెట్టే ఉష్ణోగ్రత 50 – 60°C లేదా బలమైన సూర్యకాంతి ఉండాలి.
  - తేమను ≤10–12 % కు తగ్గించి సమంగా కలపాలి.
  - తేమ మళ్లీ పడకుండా చూసి అఫ్లాటాక్సిన్ నివారించాలి.
- **బంగాళదుంప** - మార్కెట్‌కు పంపే ముందు గడ్డలను గ్రేడింగ్ చేయండి (రకాలుగా విభజించడం); పాడైపోయిన లేదా దెబ్బతిన్న గడ్డలను ఏరివేసి చల్లని ప్రదేశంలో భద్రపరచండి.

## పండ్లు

- **మామిడి**
  - ➢ బాగా తయారైన లేత ఆకుపచ్చ రంగు కల్గిన పండ్లను మాత్రమే కోయాలి. ఉష్ణోగ్రత తక్కువగా ఉండే ఉదయం సమయంలో కాయలను కోయాలి.
  - ➢ కాయలను 6 నుండి 7 సెంటీమీటర్ల కాడతో కోయవలెను. భూమికి దగ్గరగా వున్న కాయలను 2- 3 సెంటీమీటర్ల కాడతో కోయాలి. సొన స్రవించుట వల్ల హాని జరగకుండా కాయ కాడ కనీసం 2 సెం.మీ. పొడవు ఉండేలా చూడాలి.
  - ➢ పండు ఈగలను సమర్థవంతంగా నియంత్రించడానికి ఎకరానికి 4-5 చొప్పున మిథైల్ యూజినాల్ ఫెరోమోన్ ఉచ్చులను ఏర్పాటు చేయాలి. మొలాసిస్ లేదా బెల్లంపాకం 200 గ్రా ప్రొఫినోఫాస్ 25 మి. లీ. 2 లీటర్ల నీటిలో కలిపి ఎర మందు పళ్ళెంలో ఉంచిన యెడల ఈగలు ఆకర్షింపబడి నాశనమవుతాయి.
- **నిమ్మ మరియు బత్తాయి**
  - ➢ కాయ రాలకుండా నివారించడానికి మరియు కాయ బాగా పెరగడానికి క్రమం తప్పకుండా నీటి తడులు అందించాలి. పూర్తిగా పక్వానికి వచ్చిన ''కత్తెరకాపు'' పండ్లను కోసి మార్కెట్ చేసుకోవాలి.
  - ➢ లీఫ్ మైనర్/పాము పొడ నియంత్రించడానికి, ఇమిడాక్లోప్రిడ్ 0.3 ml/l నీటిలో కలిపి పిచికారీ చేయాలి.
- **నేరేడు** - మే నెలలో పండ్లు ఊరే దశలో, ఎకరానికి 2–3 కిలోల కాల్షియం నైట్రేట్ ను ఫర్టిగేషన్ ద్వారా ఇవ్వాలి. దీనివల్ల పంటకు కాల్షియం మరియు నైట్రోజన్ సమృద్ధిగా అందడంతో పండ్ల నాణ్యత, పరిమాణం మెరుగుపడటంతో పాటు పగుళ్లు తగ్గి, నిల్వ సామర్థ్యం పెరుగుతుంది.

## ఔషధ మరియు సుగంధ మొక్కలు

- **అలొవెరా** - అలోవెరా ఆకులను స్థానిక ప్రాసెసింగ్ యూనిట్లకు పంపించి, జ్యూస్, కాస్మెటిక్స్, జెల్స్ వంటి ఉత్పత్తుల తయారీలో ఉపయోగించవచ్చు.
- **అశ్వగంధ** - తక్కువ మొక్కలను తొలగించే థిన్నింగ్ ప్రక్రియను 60 x 60 సెం.మీ లేదా 60 x 45 సెం.మీ దూరం పాటిస్తూ కొనసాగించాలి.
- **లెమన్‌గ్రాస్** - కలుపు మొక్కల పెరుగుదలను పరిశీలించాలి.
- **జెరానియం** - పంట కోత చేపట్టాలి.
- **పుదీనా** - పంట ప్రారంభ దశల్లో క్రమం తప్పకుండా నీటిపారుదల, కలుపు తొలగింపు మరియు గోతులు చేయడం నిర్దిష్ట వ్యవధుల్లో చేయాలి.

- **తులసి** - క్రమం తప్పకుండా నీటిపారుదల అందించాలి.
- **ధనియాలు** - పంట కోత తర్వాత 2-3 రోజులు ఆరబెట్టి, ఆపై నూర్పిడి మరియు శుభ్రం చేసిన విత్తనాలను గన్నీ సంచులలో భద్రపరచండి.
- **మెంతులు** - పంట పూత మరియు కాయ దశలో ఉన్నప్పుడు తేలికపాటి నీటి తడులు అందించాలి. కోత కోసిన తర్వాత, ఆ మొక్కలను పొలంలోనే 2 నుండి 3 రోజుల పాటు ఆరబెట్టాలి.
- **ఆయిల్ పామ్**
  - ➢ పెరిగిన ఆయిల్‌పామ్ తోటల్లో ప్రతి మొక్కకు రోజుకు 160–200 లీటర్ల నీరు ఇవ్వాలి,
  - ➢ తోటల్లో నెలకు ఒకసారి ఫర్టిగేషన్‌గా ప్రతి ఎకరానికి యూరియా 5 కిలోలు, డి.ఏ.పీ 3 కిలోలు, ఎం.ఓ.పీ 5 కిలోలు, మెగ్నీషియం సల్ఫేట్ 1.2 కిలోలు మరియు బోరాక్స్ 240 గ్రాములు డ్రిప్ ద్వారా ఇవ్వాలి.
  - ➢ కొమ్ము పురుగు వ్యాప్తిని అరికట్టడానికి తోటలోని ఎరువుల కుప్పలు, చెత్త దిబ్బలు మరియు చనిపోయిన కాండాలను తొలగించి, హెక్టారుకు ఒక ఫెరోమోన్ ట్రాప్‌ను 10 అడుగుల ఎత్తులో అమర్చడం శ్రేయస్కరం.

**పూలు**

- **చామంతి** - చామంతి లో కొన కత్తిరింపుల ద్వారా ప్రవర్ధనం చెయ్యాలి. అక్టోబర్ వరకు తల్లి మొక్కల నుండి మొక్కలను పెంచవచ్చు. 5-7 సెంటీమీటర్ల పొడవున్న కొమ్మ చివరి భాగాలను సేకరించి, వాటిని ప్రొట్రేలు లేదా నర్సరీ బెడ్స్‌లో నాటాలి. ఇలా నాటిన కొమ్మలు ఒక నెల లోపలే వేర్లు తొడిగి, వేరే చోట నాటడానికి సిద్ధంగా ఉంటాయి.
- **బంతి** - బంతి లో నర్సరీ తయారీ ప్రోట్రేలలో లేదా బెడ్‌లలో చెయ్యాలి. బెడ్‌లకు ఎకరానికి 400 గ్రా మరియు ప్రోట్రేలలో F1 హైబ్రిడ్‌లకు 60 గ్రా విత్తన మోతాదు.
- **గైలార్డియా** - మే పుష్పించే దశ.  పువ్వుల ( షెల్ఫ్ లైఫ్ ) తాజా జీవితాన్ని పెంచడానికి కోతకు రెండు రోజుల ముందు ఆస్కార్బిక్ ఆమ్లాన్ని @ 200 సాయంత్రం పిచికారీ చేయండి. విత్తన ఉత్పత్తి కోసం పువ్వులను మొక్కపై వదిలివేయవచ్చు.
- **మల్లె** - మార్చి నుండి ఆగస్టు వరకు క్లిష్టమైన పుష్పించే కాలం. తగినంత నీరు అవసరం. నేల పరిస్థితిని బట్టి వారానికి కనీసం రెండుసార్లు పూర్తిగా నీరు పెట్టండి.
- **లిల్లి** - లిల్లి లో నిద్రాణ కాలంలో  పువ్వులను ప్రోత్సహించవద్దు. వర్షాకాలం ప్రారంభానికి ముందు ఎరువుల బేసల్ మోతాదు వేయండి.